శ్రీయుత మిషన్ డైరెక్టర్ వారి కార్యాలయము
పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, ఆంధ్రప్రదేశ్
గోరంట్ల, గుంటూరు

ఆర్.సి.నెం.492/2014/E1,

తేది:24/10/2017

# సర్క్యులర్

విషయము: సిబ్బంది – పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, ఆంధ్రప్రదేశ్ – Bio Metric Attendance మరియు ఫోటోతో కూడిన GEO Tagging ను ప్రతి రోజు పర్యవేక్షణ చేయుటకు –ఉత్తర్వులు – జారీ చేయుట – గురించి

***

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలలో (DPMU) ,అర్బన్ లోకల్ బాడీస్ (ULB) లలో మరియు ప్రధాన కార్యాలయములో పనిచేయుచున్న కాంట్రాక్టు మరియు పొరుగు సేవల విధానములో పనిచేయుచున్న సిబ్బంది లో క్రమశిక్షణ మరియు జవాబుదారితనం పెంపొందించుటలో భాగముగా ప్రతి రోజు Bio Metric Attendance మరియు ఫోటోతో కూడిన GEO Tagging వివరములను పరిశీలించుటకు మరియు పర్యవేక్షణ చేయుటకు ప్రధాన కార్యాలయములో పనిచేయుచున్న ఈ దిగువ తెలుపబడిన సిబ్బందిని నియమించటమైనది.

| వ.నెం. | జిల్లా | ఇంచార్జ్(సర్వశ్రీ) |
|---|---|---|
| 1 | శ్రీ కాకుళం | యర్రంశెట్టి రామ కృష్ణ |
| 2 | విజయ నగరం | రెబ్బవరపు నారాయణ |
| 3 | విశాఖపట్నం | రావిపాటి శ్రీ లక్ష్మి |
| 4 | జి.వి.యం.సి. | రావిపాటి శ్రీ లక్ష్మి |
| 5 | తూర్పు గోదావరి | భూమిరెడ్డి చంద్ర శేఖర రెడ్డి |
| 6 | పశ్చిమ గోదావరి | దాట్ల పద్మజా |
| 7 | కృష్ణ | చిలకపాటి మోహన రావు |
| 8 | వి.యమ.సి | చీకిలి శ్రీనివాస రావు |
| 9 | గుంటూరు | కట్టా ఆహల్య |
| 10 | ప్రకాశం | సోమాని భాస్కర్ |
| 11 | నెల్లూరు | దాసరి సంతోష్ కుమార్ |
| 12 | చిత్తూరు | కర్రా వర్మరాజు |
| 13 | కడప | మారంరెడ్డి సుబ్బా రంగా రెడ్డి |
| 14 | కర్నూల్ | నందింపల్లి వెంకట కృష్ణ |
| 15 | అనంతపూర్ | కొంపల్లి లక్ష్మి నారాయణ |

పైన తెలుపబడిన సిబ్బంది ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం క్రమం తప్పకుండ వారికి కేటాయించబడిన జిల్లాలోని క్షేత్ర స్థాయి (Field) లో పనిచేయుచున్న సిబ్బంది (Community Organizers మరియు Town Mission Co-ordinators) మరియు DPMU Unit లో పనిచేయుచున్న Executive సిబ్బంది (Project Directors, Technical Experts, DMCs మరియు ADMCs) తో పాటు ప్రధాన కార్యాలయములో పనిచేయుచున్న సిబ్బందితో సహా క్షేత్ర స్థాయి (Field) పర్యటనలకు వెళ్ళినపుడు వారి Bio Metric Attendance (ఇన్ టైం మరియు అవుట్ టైం) మరియు ఫోటోతో కూడిన GEO Tagging వివరాలను పరిశీలించి సరిగ్గా విధులకు రాని వారి వివరములను మరుసటి రోజు ఉదయం శ్రీయుత మిషన్ డైరెక్టర్ గారికి, పరిపాలనాధికారి వారికి మరియు PA to MD వారికి సమర్పించవలెను.

ప్రధాన కార్యాలయములో పనిచేయుచున్న సిబ్బంది జిల్లాలలో పర్యటించునపుడు ఆయా ప్రాంతములో తప్పనిసరిగా Bio Metric Attendance మరియు ఫోటోతో కూడిన GEO Tagging ను నమోదు చేయవలెను. Bio Metric Attendance నమోదు మరియు ఫోటోతో కూడిన GEO Tagging ను అప్ లోడు లేని పక్షములో సదరు దినమును గైరుహాజరుగా నమోదు పరచబడును.

సిబ్బంది అందరి వేతనము Bio Metric Attendance మరియు GEO Tagging నివేదికలను అనుసరించి చెల్లించబడును.

పైన తెలుపబడిన సూచనలు అందరూ పథక సంచాలకులు,ప్రాజెక్ట్ అధికారులు, క్షేత్ర స్థాయి (Field) లో పనిచేయుచున్న సిబ్బంది (Community Organizers మరియు Town Mission Co-ordinators) మరియు DPMU Unit లో పనిచేయుచున్న Executive సిబ్బంది (Project Directors, Technical Experts, DMCs మరియు ADMCs) తో పాటు ప్రధాన కార్యాలయములో పనిచేయుచున్న సిబ్బంది అందరూ తూ.చ.తప్పకుండా పాటించవలసినదిగ కొరటమైనది.

మిషన్ డైరెక్టర్ వారి తరపున

24/10/17

24/10/2017

టు

అందరు పథక సంచాలకులు, GVMC పథక సంచాలకులు మరియు VMC PO వారికీ తగు చర్య నిమిత్తం

జిల్లా కలెక్టర్ లకు తగు చర్య నిమిత్తం

నకలు

శ్రీయుత గౌరవ మంత్రివర్యులు, పురపాలిక మరియు పట్టణాభివృద్ధి శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (OSD), వెలగపూడి వారికీ తగు సమాచార నిమిత్తం

శ్రీయుత ముఖ్య కార్యదర్శి, పురపాలిక మరియు పట్టణాభివృద్ధి శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వెలగపూడి వారికీ తగు సమాచార నిమిత్తం

శ్రీయుత డైరెక్టర్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గోరంట్ల, గుంటూరు వారికీ తగు సమాచార నిమిత్తం

అందరు మునిసిపల్ కమీషనర్ లకు తగు సమాచారం నిమిత్తం

అందరు శాఖ అధిపతులు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, ఆంధ్రప్రదేశ్, గుంటూరు వారికీ తగు సమాచార నిమిత్తం